Reach
4.1 Million Unique Telugu Readers

ఈనాడు
THE HEART AND SOUL OF ANDHRA PRADESH

Book Pellip... Cli...

Monday , July 2, 2007 23: 05 hrs IST





FREE DIGITAL PHOTO GREETING CARD

# పేల్చేస్తే దాగని సత్యం

సుంకులమ్మ గుడి రికార్డులున్నాయి
బళ్లారి కలెక్టరేట్‌లో భద్రం..
'న్యూస్‌టుడే'కు లభ్యం
మైనింగ్ మాయ బట్టబయలు
గోనుగుంట్ల సోమనాథ్
కడప-న్యూస్‌టుడే

కూల్చివేయక ముందు సుంకులమ్మ దేవాలయం (ఫైల్‌ఫొటో)



ఓ దేవాలయం కింద విలువైన ఖనిజాలున్నాయి. ఆ గుడిని కూల్చి ఖనిజాల్ని సొంతం చేసుకోవాలంటే?

1) మొదట డైనమైట్లు పెట్టి గుడిని పేల్చేయాలి.

2) అక్కడ ఆలయం ఉన్న సంగతి రికార్డుల్లో ఎక్కడా లేదని ప్రభుత్వాధికారులతో ప్రకటనలు ఇప్పించాలి. తద్వారా కేసు నమోదు కాకుండా చూసుకోవాలి.

3) అనంతరం ఓ కొత్త అధికారిని అక్కడికి పంపి, అక్కడ ఆలయమేదీ కనిపించలేదంటూ నివేదిక ఇప్పించాలి. (పేల్చేశాక ఎలా కనిపిస్తుంది? )

4) ఆపై హాయిగా ఖనిజాన్ని తవ్వుకుపోవాలి.

ఆఫర్ కేవలం ఎన్ఆర్ఐలకు

అనంతపురం జిల్లాలో గిరిజనుల ఆరాధ్య దైవమైన సుంకులమ్మ (సుగులమ్మ) గుడి విషయంలో ఆ

TeluguMarriages.Com
55K Profiles
తెలుగు పెళ్ళికొడుకు,పెళ్ళికూతురు.
abcmatrimony.com

STORIES
భారత్‌దే ఫ్యూచర్ కప్
హిమలింగం కరిగిపోయింది
మరో ఆరు రోజులే...
బాబు పాలనాదక్షుడు
'చిత్ర' వార్తలు
మార్జాల దర్జా!
వాదనకాదు.. సాధన కావాలి
శ్రీశైలంలో భారీగా విద్యుదుత్పత్తి
నాలుగైదు రోజుల్లో మరో అల్పపీడనం
ఎన్టీఆర్ ట్రస్ట్‌కు భారీగా విరాళాలు
తెలుగుజాతి వెలుగు ఎన్టీఆర్ : బాబు
ఎన్నారై ఉపాధ్యాయుడికి స్పిరిట్ ఆఫ్ లిబర్టీ అవార్డు
తిరుమలేశునికి కోటి విరాళం
హైదరాబాద్‌కు కువైట్ విమానాలు
సింహాద్రి ఎక్స్‌ప్రెస్‌కు తప్పిన ముప్పు
విధులకు అడ్డొస్తే కఠిన చర్యలు
వామపక్షాలూ మాతో వస్తాయి: జయ
గిన్నిస్‌కెక్కనున్న హిమాచల్ జంట!
భద్రతా సిబ్బంది తిరుగుబాటు
తెరాస మల్లగుల్లాలు

ఇలాగే జరిగింది. ముఖ్యమంత్రి వైఎస్‌కు సన్నిహితుడు, బ్రహ్మణి స్టీల్స్ అధినేత జి.జనార్దనరెడ్డికి చె దిన ఓబుళాపురం మైనింగ్ కంపెనీ (ఓఎంసీ) ఈ ఆలయం సమీపంలో మైనింగ్ నిర్వహిస్తోంది. ఏడాది సెప్టెంబరు 3న ఈ ఆలయం పేల్చివేతకు గురైంది. ఈ గుడి ఆంధ్ర, కర్ణాటక సరిహద్దులో డడంతో గుడి పూజారి దీనిపై కర్ణాటకలో ఫిర్యాదు చేశారు. ఆంధ్రలో కేసు నమోదు చేసేందుకు ఇ అధికారులు నిరాకరించారు. ఆ ప్రదేశంలో ఆలయం ఉన్నట్లుగా ప్రభుత్వ రికార్డుల్లో లేదంటూ మన రాష్ట్ర రెవెన్యూ, అటవీ అధికారులు అప్పట్లో ప్రకటించారు. కొత్తగా వచ్చిన డివిజనల్ అటవీ అధికా (డీఎఫ్‌వో) ఇటీవల ఆ ప్రాంతాన్ని సందర్శించి ఆలయానికి సంబంధించిన ఆనవాళ్లేవీ తనకు కనిపిం దంటూ పై అధికారులకు నివేదిక పంపారు. దీని ఆధారంగా ఓబుళాపురం మైనింగ్ కంపెనీకి లీజు ఒప్పందాన్ని రెన్యువల్ చేయడానికి, గుడి కింద ఉన్న ఖనిజాన్ని తవ్వేయడానికి రంగం సిద్ధమవుతో

అయితే ఒకే ఒక్క విషయాన్ని అక్రమార్కులు విస్మరించారు. ఆలయానికి సంబంధించిన రికార్డులేవీ లేవని ప్రకటించే ముందు... అసలు ఆ రికార్డులు ఎక్కడున్నాయి? అవి బయటపడితే ఏమవుతుం అనేది ఆలోచించలేదు. వారు అనుకోనిదే జరిగింది. ఆ రికార్డులు బయటికొచ్చాయి. కర్ణాటకలోని బ కలెక్టర్ కార్యాలయంలో భద్రంగా ఉన్న 1890 నాటి ఈ రికార్డుల్ని 'న్యూస్‌టుడే' సంపాదించింది.

## గుడిని మింగినా గెజిట్ పదిలం

### మైనింగ్ మహా పాపం బట్టబయలు
### అడుగడుగునా నిబంధనల ఉల్లంఘన
### ఆలయమే లేదంటూ డీఎఫ్‌వో నివేదిక
### లీజు రెన్యువల్‌కు రంగం సిద్ధం

కడప - న్యూస్‌టుడే



ఆనవాళ్లు లేకుండా చేసిన సుంకులమ్మ ఆలయ ప్రాంతం

బ్రహ్మణి స్టీల్స్ అధినేత జి.జనార్దన్‌రెడ్డికి చెందిన ఓబుళాపురం మైనింగ్ కంపెనీ (ఓఎంసీ)కి 25 హెక్టార్ల ఇనుప ఖనిజపు గనుల్ని తిరిగి కట్టబెట్టడానికి అటవీ అధికారులు పెద్ద పన్నాగమే పన్నారు. ఖనిజాల తవ్వకం కోసం గత ఏడాది ఆ ప్రాంతంలో ఉన్న సుంకులమ్మ ఆలయాన్ని పేల్చివేసిన విషయాన్ని కప్పిపుచ్చి అదే సంస్థకు లీజును రెన్యువల్ చేయడానికి రంగం సిద్ధం చేశారు. అక్కడ ఆలయమే లేదంటూ తాజాగా నివేదిక ఇచ్చారు. అయితే ఈ ఆలయానికి సంబం ధించి 117 ఏళ్ల కిందటి రికార్డుల్ని 'న్యూస్‌టుడే' సంపాదించింది.

ఆరు కవితలతో కలాం ఆల్బమ్
వైద్య విద్యలో మార్పులు: ఎంసీఐ
ఏసీ బెర్త్ కోసం లాలు బావమరిది వీరంగం
121 ఏళ్ల క్రితం అదృశ్యమైన చెట్టు ఇన్నాళ్లకు ప్రత్యక్షమైంది
తుగ్లక్ పాలనే నయం: ఏపీటీఎఫ్
సల్మాన్ రష్దీకి పద్మాలక్ష్మి గుడ్‌బై!
ఐఏఎస్సే టాప్
ఐఐటీ సీటు రాకపోతేనేం ఐఐఎస్‌టీ ఉందిగా..
కుల రిజర్వేషన్ల పుణ్యమే
ఉన్నత విద్యకు మార్గదర్శి... ఎడ్యుకేషన్ ఫెయిర్

గనులకు ప్రసిద్ధి చెందిన అనంతపురం జిల్లా డి.హీరేహాల్ మండలం హెచ్.సిద్ధాపురం సమీపాన ఓ కొండపై సుంకులమ్మ (సుగులమ్మ) గుడి ఉండేది. ఓబుళాపురం, హెచ్.సిద్ధాపురం, హెచ్.సిం పురం తాండా, మలపనగుడి, హొన్నళ్లి, హొన్నళ్లితాండా, బెళగల్లు, హళకుంది గ్రామాలకు ఆమె ఆరాధ్య దేవత. గతంలో బ్రిటిష్ హయాంలో ఈ ప్రాంతాన్ని రిజర్వు అటవీ ప్రాంతంగా ప్రకటిం చారు. అయితే దీనివల్ల ఆలయాన్ని సందర్శించడం తమకు ఇబ్బంది అవుతుందని స్థానికులు ఆం ళన చెందారు. ఆలయ సందర్శనకు వీలుగా ఆ స్థలాన్ని, మూడు కాలిబాటలను డీరిజర్వు చేయా లని కోరుతూ 1888 ఫిబ్రవరి 24న ఓబుళాపురం గ్రామ మున్సిఫ్ అప్పటి ఫారెస్టు సెటిల్మెంటు అ కారి ఐ.శరభలింగంనాయుడుకు దరఖాస్తు పెట్టారు. ప్రభుత్వం దీనిపై సానుకూలంగా స్పందించి ది. ఫారెస్టు సెటిల్మెంట్ అధికారి దీనిపై విచారణ జరిపి 1888 డిసెంబరు 11న ఆలయ ప్రాంగ నికి 16 గజాల స్థలం (ఆలయం, ఆ పరిసరాలు) కేటాయించారు. ఓబుళాపురం గ్రామం నుంచి రెండు మైళ్ల పొడవున ఓ కాలిబాటకు (సర్వే నెంబరు 172లో), హళకుంది గ్రామం నుంచి మైలు పొడవున ఉన్న మరో కాలిబాటకు (సర్వే నెంబరు 266లో), బెళగల్లు గ్రామం నుంచి మైలు దూ ఉన్న మరో కాలిబాటకు (సర్వే నెంబరు 422లో) ఒక్కొక్కటీ రెండు గజాల వెడల్పున ఉండేలా అనుమతి ఇచ్చారు. వీటన్నింటినీ ప్రజా ప్రయోజనాల దృష్ట్యా రిజర్వు ఫారెస్టు నుంచి వేరుచేసి, రెవెన్యూ శాఖ పరిధిలోకి చేరుస్తూ 1890 మే 12న ఉమ్మడి మద్రాసు ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. వీటిని అప్పట్లో రాజ పత్రం (గెజిట్)లో ప్రచురించారు. కర్ణాటకలోని బళ్లారి కలెక్టర్ కార్యాలయం లో ఉన్న ఈ గెజిట్‌ను 'న్యూస్‌టుడే' సంపాదించింది.

రిజర్వు ఫారెస్టు నుంచి డీరిజర్వు చేసి రెవెన్యూ శాఖకు అప్పగించిన ప్రాంతాన్ని ఉపయోగించుకో లంటే ప్రజాభిప్రాయ సేకరణ జరిపి ఆ స్థలాన్ని వెనక్కి తీసుకోవాలి. లీజుదారులు సంబంధిత తహసీల్దారు నుంచి ఎన్‌వోసీ (నిరభ్యంతర పత్రం) పొందాలి. ప్రత్యామ్నాయంగా ఆలయాన్ని నిర్మించి, నష్టపోయే స్థలాన్ని వేరే చోట చూపాలి. సుంకులమ్మ ఆలయం విషయంలో ఇవేవీ జం లేదు. మైనింగు ప్రాంతంలో ఏదైనా దేవాలయం ఉంటే ఖనిజ సేకరణ వల్ల దానికి ఇబ్బందులు కలగకుండా చూడాలని, 50 మీటర్ల దూరం వరకూ ఎలాంటి తవ్వకాలూ చేపట్టకూడదని నిబంధ నలు పేర్కొంటున్నాయి. అయితే ఈ నిబంధనల్ని ఎంతమాత్రం పాటించకపోగా ఏకంగా ఆల యాన్నే పేల్చేశారు.

సుంకులమ్మ కొండలో ఇనుప ఖనిజాన్ని మైనింగు చేయడానికి జి.రామ్మోహన్‌రెడ్డి అనే వ్యక్తికి పదేళ్ల కిందట గనుల శాఖ నుంచి అనుమతి లభించింది. ఆయన కొంత కాలంపాటు ఖనిజాన్ని తరలించారు. పక్కన మైనింగ్ సాగుతున్నప్పటికీ భక్తులు ఈ ఆలయాన్ని సందర్శించేవారు. పూజలు చేసేవారు. అయితే 2004లో రామ్మోహన్‌రెడ్డి నుంచి ఇక్కడ మైనింగ్ హక్కులు ఓఎం అధినేత జి.జనార్దన్‌రెడ్డికి సంక్రమించాయి. ఆ తర్వాత ఇనుప ఖనిజం కోసం మొదట ఈ కొండ చుట్టూ తవ్వేశారు. 2006 సెప్టెంబరు 3న ఏకంగా ఆలయమే పేల్చివేతకు గురైంది. దీనిపై పెన వివాదం చెలరేగింది. జనార్దనరెడ్డి, ఆయనతోపాటు మరో వ్యక్తి దీనికి బాధ్యులంటూ ఆలయ పూజారి మంగునాయక్ బళ్లారి రూరల్ పోలీసు స్టేషనులో 2006 సెప్టెంబరు 4న ఫిర్యాదు చేశారు. ఆంధ్రలో మాత్రం అధికారులు కేసు నమోదు చేయలేదు. అక్కడ ఆలయం ఉన్నట్లు రిక ర్డులేవీ లేనందువల్ల కేసు ఎలా పెట్టగలమంటూ ప్రశ్నించారు.

ఈ గనులకు సంబంధించి ఓఎంసీ లీజు ఒప్పందం 2007 ఆగస్టు 3వ తేదీతో ముగియనుంది. దీనితో ఒప్పందాన్ని రెన్యువల్ చేయాల్సిందిగా కోరుతూ ఈ సంస్థ అటవీ శాఖకు గత ఏడాది

ఖాస్తు చేసుకుంది. సుంకులమ్మ ఆలయం వివాదం నేపథ్యంలో అప్పటి డివిజనల్ అటవీ అధికా
(డీఎఫ్వో) ఇందుకు అనుమతి నిరాకరిస్తూ... ఈ విషయాన్ని పై అధికారులకు నివేదించినట్లు
తెలిసింది. అయితే ఆ అధికారి బదిలీ అయిపోయి ఆయన స్థానంలో కల్లోల్ బిశ్వాస్ అనే కొత్త
డీఎఫ్వో వచ్చారు. ఇటీవల ఈ ప్రాంతాన్ని సందర్శించిన బిశ్వాస్... ఇక్కడ ఆలయానికి సంబం
చి ఆనవాళ్లేవీ కనిపించలేదని పేర్కొంటూ అటవీ ముఖ్య సంరక్షణాధికారి (సీసీఎఫ్)కు నివేదిక
పారు. దీని ఆధారంగా లీజు రెన్యువల్‌కు ప్రభుత్వం రేపో, మాపో పచ్చజెండా పనున్నట్లు తెలి
ది. దీనిపై బిశ్వాస్‌ను 'న్యూస్‌టుడే' ప్రశ్నించగా... ఆలయానికి సంబంధించి గెజిట్‌లో పేర్కొన్న
విషయం తనకు తెలియదని చెప్పారు. ఈ విషయాన్ని పరిశీలించి లీజు రెన్యువల్‌పై నిర్ణయం
తీసుకుంటామని తెలిపారు.

## Lead Stories


కదలివస్తున్న కదన లోకం
పేల్చేస్తే దాగని సత్యం
నా సామ్రాజ్యంలో వేలు పెట్టావో!
సొంత జిల్లాలకు టీచర్ల పయనం
స్వరాష్ట్రంలోనే స్థానికేతరులమా?
వైఎస్‌పై సెషన్స్ కోర్టుకు
దిక్కులేని చావు ఇంకెందరు చావాలి?
రాష్ట్రంలో ట'మోత'!
ఇదేం 'మద్దతు'?
మావోయిస్టు నేత సోమన్న ఎన్‌కౌంటర్
గుర్జర్లలా ఉద్యమిస్తాం: కేసీఆర్
ఉద్యమంలోకి విద్యార్థులు
చెయ్యేస్తే... తీసేస్తాం
వాడకం పెరుగుతుంది
సోషలిజం ఫలితం.. ఈ పతనం

HOME


| | | |
|---|---|---|
| **Your Mail Id :** | | |
| **Mail This Link To email id :** | | Send Link |

Copyright 2007 © Ushodaya Enterprises Pvt. Ltd., All Rights Reserved.
For Marketing enquiries contact Marketing@eenadu.net